# హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక

## నాల్గవ పాఠము

# ఎంత క్రిందకు వారు పడిపోయిరి

**పాఠ్యోద్దేశము :** రచయిత వారి బలహీనతలను గూర్చి ఊహించి చెప్పిన మాటలను పరిశీలించుట ద్వారా హెబ్రీ క్రైస్తవుల యొక్క ఆత్మీయ స్థితిని అర్థము చేసుకొనుట.

## ఉపోద్ఘాతము

రెండవ పాఠములో మరియు మూడవ పాఠములో హెబ్రీ క్రైస్తవుల"ఖచ్చితమైన సమస్యల" పట్టికను మనము తయారు చేసితిమి. ఈ పట్టిక అవసరము, వాస్తవానికి దానిని మనము తప్పక తయారు చేయాలి. ఈ పత్రికను పొందిన వారి మధ్య ఏమి జరుగుచున్నదో తెలిసికొనుటకు మన చారిత్రాత్మక విశ్లేషణలో మనము ఈ పట్టికను ఉపయోగింతుము. అయినను రచయిత, గ్రహీతల పరిస్థితిని గూర్చి చెప్పబోవు సంగతులను, మనము పూర్తిగా అర్థము చేసుకొనుటకు (వినుట, గ్రహించుట, దానిని గూర్చి ఆలోచించుట మరియు నేర్చుకొనుట) ఇది మాత్రమే చాలదు. రచయిత చేయు హెచ్చరిక, వారి స్థాయిని బట్టి ఉండును. గనుక గ్రహీతల సమస్యల స్థితి లేక తీవ్రత యొక్క స్థాయిని మనము తెలుసుకోవలసిన అవసరమున్నది (హెబ్రీ 13:22).

ఉదాహరణకు: హఠాత్తుగా ఒక వ్యక్తి మన తలుపు దగ్గర నిలబడి, మన స్నేహితు నికి ప్రమాదము జరిగి గాయపడినాడని ప్రకటిస్తే, స్నేహితుడు గాయపడిన స్థాయికి తగ్గట్టే మనము స్పందించెదము. ఇలాంటి పరిస్థితులలో తొందరపడి స్పందించుట కంటే, ఎక్కువ సమాచారము సేకరించిన తరువాత, సందర్భమునకు అనుగుణముగా స్పందించడమే సహేతుకమనిపిస్తుంది. ఎవరో ఒకరు గాయపడినారను సంగతి మనకు తెలుసు, అయితే, ఆ వ్యక్తి ఎంత తీవ్రముగా గాయపడినాడు అనేదే మన ప్రశ్న. హెబ్రీ పత్రికకు సంబంధించి ఇలాంటి ప్రశ్నలకు జవాబులను తెలుసుకొన్న తరువాత మాత్రమే, ఆ పత్రికను మనము సరిగా చదువగలము.

## పాఠము

"ఊహించిన సమస్యల" పట్టికను పెంచుకొనుటయే చారిత్రాత్మక విశ్లేషణలో మనము చేపట్టు తదుపరి చర్య. 'ఖచ్చితమైన సమస్య'ల పట్టికను తయారు చేసినంత తేలికగా, ఈ పట్టికను తయారుచేయుటకు అవసరమైన సమాచారమును సేకరించుపని అంత తేలికైనదేమి కాదు. ఊహించు సమస్య అనగానేమో మొదట మనము అర్థము చేసికొనవలెను. ఈ ఉదాహరణను గమనించుము, ప్రాథమిక తరగతి గదిలో ఇరువది మంది విద్యార్థులతో, తరువాత పాఠమునకు సంబంధించి, ఇంటి దగ్గర చేసుకొని రావలసిన నియమిత కార్యమును (home work) విద్యార్థులకు అప్పగించు ఒక ఉపాధ్యాయురాలును గూర్చి ఆలోచించుదము. ఆమె విద్యార్థులతో సంభాషిస్తూ, 'బాలులారా జాగ్రత్తగా వినండి' అని తరచుగా చెప్పుచూ వారు చేయవలసిన నియమిత కార్యమును వారికి అప్పగించును. బాలురు శ్రద్ధగా వినుట లేదను విషయము ఆమె ఖచ్చితముగా చెప్పుటలేదు గాని, బయటనున్న ఎవరైనా సరే, ఆమె తరచుగా పలుకు మాటలు విని, బాలులందరు లేక బాలురలో కొందరు, తమ ఉపాధ్యాయురాలు అప్పగించు నియమిత కార్యము పట్ల శ్రద్ధ చూపుట లేదని అనుమానముతోనే ఆమె అలాగు అంటున్నారని నమ్ముదురు.

"మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగి ఉండవలెనని" రెండవ అధ్యాయము ఒకటవ వచనములో హెబ్రీ రచయిత చెప్పిన దానిని బట్టి, 'ఊహించదగిన సమస్యగా' మనము దానిని భావించవచ్చును. వారు విశేష జాగ్రత్త కలిగి ఉండలేదని రచయిత చెప్పుటలేదు, అయితే తరువాత మనము చేయు విశ్లేషణకు ఉపయోగపడునట్లు ఇలాంటి మాటలను 'ఊహించిన పట్టిక'లో చేర్చుతూ, మన చారిత్రాత్మక విశ్లేషణను కొనసాగించుదము.

ఈ పని చేయుటకు పత్రికను వెనువెంటనే పలుమార్లు చదివి "ఊహించిన సమస్య"ల పట్టికను తయారు చేసుకొందము. తరువాతి తాత్కాలిక ఊహలను మెరుగు పరుచుకొనుటకు, ఈ రెండు రకములైన సమస్యల పట్టికలను పోల్చి చూచెదము. "ఊహించిన సమస్య"ల పట్టిక కంటే "ఖచ్చితమైన సమస్యల" పట్టిక దాటిపోతుంది. ఊహించు సమస్యల పట్టిక, ఖచ్చితమైన సమస్యల పట్టికను మరి స్పష్టముగా అర్థము చేసికొనుటకు సహాయపడును. ఉదాహరణకు, 'తాము దేవుని కుమారులమను సంగతిని వారు మరచిపోయిరని' రచయిత వారిని గూర్చి చెప్పెను (హెబ్రీ 12:6). దీని అర్థము, ఈ జ్ఞానము వారి జ్ఞాపకము నుండి పూర్తిగా తుడిచివేయబడినదా? బహుశా కాదేమో! వారికి ఓరిమి అవసరమని రచయిత మరలా చెప్పెను (10:36). వారు ఎంత అసహనముగా ఉన్నారు? ఇలాంటి ప్రశ్నలను అర్థము చేసికొనుటకు మనము ఊహించి తయారు చేసిన పట్టిక మనకు సహాయము చేయును.

హెబ్రీ పత్రికలో అధిక విషయములు 'ఊహించిన సమస్యలు' మరియు బలహీనతల చుట్టూ తిరుగుచున్నట్లు ఏర్పాటు చేయబడెను. ఊహించదగు చాలా సూచనలు కలవు. వాటిని కనుగొనుటకు సందర్భములను, విశేష జాగ్రత్తతో గమనించవలెను. ఊహించి చెప్పబడిన ఈ సూచనలు ఏ సందర్భములో వారికి వ్రాయబడెనో, ఆ సందర్భములోనే మనము దానిని వినవలెను.

సాధారణంగా చెప్పాలంటే, విషయము యొక్క ఉద్దేశమును మనము ఏ సందర్భములో కనుగొందుమో, అలాగే దానిని వ్యాఖ్యానించుదము. వంటగదిలో వంట పాత్రలో చిక్కుళ్ళు, మరొక పాత్రలో నీళ్ళను మనము చూచితే, రెండో పూటకు దానిని కూరగా తయారు చేస్తారని వ్యాఖ్యానించుదము. వంటగది మరియు నీళ్ళపాత్ర అనేవి సందర్భము. అప్పుడే దున్నిన పొలము

దగ్గర ఆ చిక్కుడు గింజలతో గల పాత్రను మనము చూచినట్లయితే, వాటి వాడుకకు సంబంధించి వేరొక విధముగా మనము వ్యాఖ్యానించుదము. పదార్థం ఒక్కటే, గాని సందర్భములు మాత్రము వేరువేరు. అందువలన విషయము, పని, ఉద్దేశమును బట్టి మనము వేరువేరు ముగింపులకు రావచ్చును.

గ్రహీతలకు మరియు మేలుపొందాలని కోరుకొంటున్న వారందరికి, రచయిత తన పత్రిక ద్వారా దేనిని చెప్పాలనుకొంటున్నాడో, దానినే పత్రికా సాహిత్యములో 'విషయము' అని అందురు. రచయిత ఏ సందర్భములో 'విషయమును' తెలియ జేయాలని అనుకొనెనో, ఆ సందర్భములోనే దాని ప్రయోజనమును మనము అర్థము చేసుకొనగలము. ఒకవేళ రచయిత పలురకముల విషయములను ఒకే సందర్భము లేక వేరువేరు సందర్భములలో తెలియపరచాలని అనుకొంటే, దానికి అనుగుణముగానే అతడు తన పుస్తకమును తయారుచేయు విధానమును కనుగొనును. అతడు ఆ విషయమును ఊరికే రచించడు. హెబ్రీ పత్రికలో ఉన్నట్లుగా, ఒక పుస్తకము యొక్క నిర్మాణము మరియు రచయిత యొక్క శైలి, పుస్తకమంతటిలో ఒకదానితో ఇంకొకటి సంబంధం కలిగియుండును. ఈ పత్రికను చదువు పాఠకులుగా మనము దాని నిర్మాణ విధమును తెలుసుకొనిఉండాలి. అపుడు మనము, ఒక సందర్భమునకు సంబంధించిన పరిస్థితి నుండి వేరొక సందర్భమునకు సాగుతూ విషయమును అభినందించగలము.

బైబిలు వ్యాఖ్యానమునకు సంబంధించి మొదటి పాఠములో మనము నేర్చుకొన్న ఆఖరి రెండు బైబిలు వ్యాఖ్యాన సూత్రములను ఇప్పుడు హెబ్రీ పత్రిక చదువుటకు వినియోగించెదము.

1. రచయిత యొక్క శైలిని మనము కనుగొని, తప్పకుండా దానిని అను సరించాలి. సాధారణంగా చెప్పాలంటే, అతని ఆలోచన సరళిని మనము అనుసరించవలయును. ఇందులో నిర్మాణ విధము ఇమిడియున్నది. వాస్తవమునకు పత్రిక యొక్క నిర్మాణమును ఇది మెరుగుపరచును.

2. పత్రికలోని విషయములను గ్రహీతలు ఎరిగియున్నట్లు మనమును ఎరిగి యుండవలెను.

హెబ్రీ పత్రికను మనము చదువుటకు పైన చెప్పబడిన వాటిలో చివరి సూత్రము ఎంతో ప్రాముఖ్యమైనది. ఉదాహరణకు, అబ్రాహామును గూర్చి మనకు తెలియకపోతే, అతని గూర్చి మనము క్షుణ్ణముగా తెలుసుకొనవలెను. లేనియెడల పత్రికను సంపూర్ణముగా మనము చదువలేము. అబ్రాహామును గూర్చి మరియు పాత నిబంధనలోని చాలామంది వ్యక్తులు మరియు చాలా వృత్తాంతములను గూర్చి హెబ్రీ క్రైస్తవులకు తెలుసును. తాను తెలియపరచిన వాటన్నిటిని హెబ్రీ క్రైస్తవులు ఎరుగు దురని రచయిత భావించెను గనుక, వారెరిగిన వాటిని మనము తెలుసు కోవలసిన అవసరమున్నది.

ఈ పాఠము యొక్క ఉద్దేశమును గ్రహించుటకు మొదటి సూత్రమైన రచయిత యొక్క శైలిని అనుసరించుటయే మనకు మార్గదర్శిగా ఉండవలెను. "మూడు విషయములు లేక మూడు మెట్టులు" అని మనము పిలిచే, "రచయిత' యొక్క శైలి ద్వారా, ఈ క్రైస్తవులు కలిగియున్న" సమస్యలన్నిటిని మనము కనుగొనగలము.

ఈ పత్రిక ప్రారంభములోనే రచయిత, అపూర్వమైన తన సొంత శైలిని మెరుగు పరచు పనిని మొదలుపెట్టెను. 1:4 నుండి 12:29 వరకు ఈ మూడు మెట్ల పద్ధతిని అతడు పదేపదే వినియోగించెను. మొదట ఈ క్రైస్తవులు బాగా ఎరిగిన పాత నిబంధన కథ లేక వ్యక్తిని అతడు ఎన్నుకొనెను. రచయిత తన విద్యార్థులను, వారెరిగిన స్థితి నుండి వారెరుగని స్థితికి నడిపించు మంచి బోధన సూత్రమును అవలంబించెను. రెండవది, చాలా విషయములలో రచయిత యేసుక్రీస్తును ఒకవ్యక్తిగా కీర్తించెను. యేసుక్రీస్తు క్రైస్తవులకు పరిచారకునిగాను మరియు అనేక పాత్రలలో రచయిత ఆయనను చూపెను. మొదటి మెట్టులో, ఎన్నుకోబడిన వ్యక్తికంటే భిన్నముగా, యేసుక్రీస్తును ఒక గొప్ప శక్తిమంతుడు మరియు మహిమగలవాడుగా రచయిత చూపెను. మొట్టమొదట ఎన్నుకోబడిన వ్యక్తులు మరియు అంశముల కంటే యేసుక్రీస్తు శ్రేష్ఠుడని చూపుటయే రచయిత యొక్క ఉద్దేశ్యము. రచయిత యొక్క శైలితో ఏర్పడిన మూడవ మెట్టులో, గ్రహీతలు తమ ఆలోచన శక్తికి పదును పెట్టునట్లుగా హెచ్చరిక రూపములో అతడు వారికి ఉద్బోధించెను. ఈ హెచ్చరికలో మనము వారి బలహీనత స్థాయిని తెలిసికొనగలము.

రచయిత యొక్క 'ఆలోచన సరళి' లేక శైలిని సుళువుగా గుర్తించుకొనుటకు ఇది ఇంకొక పద్ధతి. ఇది గుర్తుంచుకొనుట తేలిక. వారికి తెలిసిన దానిని అతడు పరి చయము చేసినాడు. (అది మొదటి విషయము లేక మెట్టు). యేసును గూర్చి వారు ఏమి తెలుసుకొనవలసినదో లేక దేనిని వారు మరచిపోయారో, ఆ మాటలతో అతడు వారిని హెచ్చరించెను, (ఇది రెండవ విషయము లేక రెండవ మెట్టు). ఉపదేశము లేక హెచ్చరికను మూడవ మెట్టుగా భావించెదము.

మనము ఊహించిన సమస్యల పట్టికకు సంబంధించిన విషయములన్నిటిని రచయితయొక్క శైలిలోగల మూడవ మెట్టులో మనము కనుగొనగలము. పత్రిక ప్రారంభములో కొద్దిపాటి మాటలు (1:1-3) మరియు పదమూడవ అధ్యాయములో చెప్పిన హెచ్చరిక మాటలను మినహాయిస్తే, మూడు మెట్ల పద్ధతిని మరల మరల పునరావృత్తిచేయు శైలియే, హెబ్రీ పత్రిక రచయిత యొక్క నిర్మాణ రూపముగా మనకు కనబడును. (దీనినే కొందరు హెబ్రీ పత్రిక యొక్క ఆకారము, అవుట్‌లైన్)అని అందురు. రచయిత, విషయమును ఈ నిర్మాణ విధములోనే ఉంచెను. మానసిక క్రమము తేలికగా ఉండుటక కొరకు ఒక పాఠ్యభాగములో పొడవైన భాగమును విభాగించుటకు సంక్షేపపు పని సహాయకరముగా ఉంటుంది; అయినప్పటికి, మనమింకా గ్రంథకర్త శైలిని జాగ్రత్తగా

అనుసరించవలసిన అవసరం ఉన్నది. లేని యెడల అతని పత్రికలోని భావోద్వేగమును మనము పట్టుకొనలేము. హెబ్రీపత్రిక యొక్క సాధారణ సంక్షేపము ఇలా ఉంటుంది:

హెబ్రీ 1:1-4:13 ఈ అంత్యకాలపు సమయమందు, దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మాట్లాడుచున్నాడు. ప్రధాన యాజకుడైన తన కుమారుని ద్వారా నిశ్చయతతో దేవుని సింహాసనమును సమీపించుమను ఆహ్వానముతో ఈ నాలుగు అధ్యాయములు ముగియుచున్నవి.

5:1- 10:25 మెల్కీసెదెకు క్రమమునందు యేసుక్రీస్తు యాజకత్వము తెలియపరచ బడెను. ఈ విస్తారమైన సంభాషణలో, క్రైస్తవులు మన తండ్రియైనదేవుని యొద్దకు యేసుక్రీస్తు ద్వారా ధైర్యముగా రమ్మని మరల ఆహ్వానించ బడ్డారు.

10:26-12:28 హెబ్రీ క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదల సమస్య యొక్క అంతర్భాగము తెలుపబడెను. ఈ సంభాషణ చివరలో క్రైస్తవులు దేవుని ఆరాధించుటకు ఆహ్వానింపబడ్డారు.

13:1-13:25 సాధారణ హెచ్చరికలు మరియు పత్రిక యొక్క ముగింపు.

ఈ పత్రికనందలి సందేశము దేవునియొద్దనుండి వచ్చెనని మనమునమ్ముదుము. దేవుడు పరలోకము నుండి మనకు తెలియపరచాలనుకొన్న విషయమును ఎన్నుకొని, చరిత్రలో ప్రత్యేకమైన సందర్భములో దానిని వెల్లడిచేసెను. మనము చరిత్రలో సంభవించిన విషయములను కనుగొని అర్థం చేసుకొనవలయును. రచయిత ద్వారా పరిశుద్ధాత్మ వారితో ఏమి చెప్పుచున్నాడో దానిని అప్పుడు మాత్రమే మనము సరిగా వినగలము. అదే సమయములో దేవుడు మనతో ఏమి చెప్పుచున్నాడో దానిని విన గలము. ఏకకాలములో లేఖనములను రెండు స్థాయిలలో మనము చదువుతూ, అప్పుడు అది వారికి ఏ **అర్థము ఇచ్చెనో** మరియు ఇప్పుడు మనకు ఏ **అర్థము ఇచ్చు చున్నదో** గ్రహించగలము. ఈ విధముగా అసలు గ్రహీతలతో పాటు మనము విషయము యొక్క లబ్దిదారులముకాగలము. వారితో కూడా మనము లబ్ధిపొందునట్లు క్రొత్త నిబంధనలో గల పత్రికలను చదువుదము.

ఇప్పుడు మనము రచయిత యొక్క మూడుమెట్ల శైలిని ఒక ఉదాహరణముగా చూచెదము.

**మొదటి విషయము లేక మెట్టు.** గ్రహీతలు బాగా ఎరిగియున్న దేవదూతలను తన మొదటి అంశముగా రచయిత ఎన్నుకొనెను (హెబ్రీ 1:4). రెండవ అధ్యాయము 18వ వచనము వరకు దేవదూతలను గూర్చి వారికి ఏమి తెలుసునో వాటిని గూర్చి రచయిత చెప్పుచు విషయమును కొనసాగించెను.

**రెండవ విషయము.** మొదటి అధ్యాయములో మిగతా భాగమంతటిని రచయిత, హెబ్రీ పిల్లల బైబిలులోగల పాత నిబంధనలో యేసును కీర్తించు లేఖనములను, ఒకదాని తరువాత ఇంకొకటిని ఉదహరించెను. యేసు ఎలాగు రాజు ఆయెనో తెలిపి, దేవదూతల కంటే ఆయన ఎంతశ్రేష్ఠుడో చూపెను. మొదట వారు వెలిగింపబడినపుడు, యేసు-రాజు అని సంఘమునకు బోధింపబడెనను విషయమును జ్ఞాపకము చేసి కొనుము.

హెబ్రీ 1:14-2:4లో **మూడవ మెట్టును** మనము కనుగొందుము. 14వ వచనములో ఉన్నది అలంకారిక ప్రశ్నయని దయచేసి గమనించుము. ఈ ప్రశ్నకు జవాబు వారికి తెలుసునని రచయితకు తెలుసు కనుక వారు తమ ఆలోచన శక్తికి పదును పెట్టాలని అతడు విజ్ఞప్తి చేసెను. విశ్వాసులైన క్రైస్తవులకు దేవదూతలు సేవచేయుచున్నారను విషయము వారికి తెలుసు. అయితే తెలిసిన దానిని వారు గట్టిగా చేపట్టాలని అతడు వారిని కోరెను. ప్రస్తుతము సంఘ సభ్యులుగా ఉండి, రక్షణకు వారసులైన అబ్రాహాము సంతానమునకు యేసు మరియు దేవదూతలు సేవచేయు చున్నారు (1:14 మరియు 2:16ను చూడుము). "ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచ బడినందున ప్రతి అతిక్రమము అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొంది యుండగా" (2:2), వారు దృఢముగా నమ్మిరి గనుక ఈ క్రైస్తవుల పూర్వచరిత్ర బహుశా యూదా నేపథ్యమై యుండవచ్చును. 13వ.లో అతడు దీనిని ప్రశ్న రూపములో వారికి చెప్పెను. వారికి జవాబు తెలుసునా? ఖచ్చితముగా వారికి జవాబు తెలుసును. పూర్వపు దినములలో వారు క్రైస్తవులుగా వెలుగును చూచిరి మరియు కొంత కాలము విశ్వాసముతో నడిచిరి.

కాబట్టి ఈ రచయిత తన పనిని ఎలాగు చేయుచున్నాడో మనము చూచెదము. (2:3)లో అతడు చేయుపనిని గమనించుదము. పాతనిబంధనలోని అనేక లేఖనము లను ఉదహరిస్తూ, దేవుని కుమారుడైన యేసు, దేవదూతల కంటే ఎంతో శ్రేష్ఠుడని, రచయిత ఇంతకు మునుపే నిరూపించెను. ఆయనే రాజు. ఇప్పుడు రచయిత, తాను హెచ్చరించిన అంశములను గూర్చి వారు తమ ఆలోచన శక్తికి పదును పెట్టునట్లు వారికి విజ్ఞప్తి చేయుచున్నాడు. దేవదూతల కంటే శ్రేష్ఠుడైనవాని మాటలకు వారు లోబడుదురా? లోబడరా? అవును-అవును, నీవు చెప్పుచున్న మాటలు మాకుతెలుసును అని వారు జవాబు ఇచ్చి యుండవచ్చును. "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఎలాగు తప్పించుకొందుము?" అని ఇంకొక ప్రశ్నను ఈ హెచ్చరిక క్రమములో మరల మనము చూడగలము.

పూర్వపు దినములలో ఈ క్రైస్తవులు కలిగియున్న **ధైర్యమును** వారిలో తిరిగి పునరుద్ధ రించుటకు, రచయిత పడు ప్రయాసమును గమనించుటలో మనము ఎక్కువ సమయమును కేటాయించుదము (10:19,35). వారు తమలో తాము దేవుని కుమారు లమని సాక్ష్యము చెప్పుకొన్న రోజులలో, పరిశుద్ధాత్మ కూడ ఈ నిజమైన గుర్తింపును గూర్చి వారి ఆత్మతో సాక్ష్యము ఇచ్చిన పూర్వపు దినములలో ఇది జరిగెను (రోమా 8:16, హెబ్రీ. 2:11). ఇదే వారి ఒకప్పటి వాస్తవ స్థితి. ఇది, వారు వినుటకు మందులు కాక ముందున్న సంగతి (హెబ్రీ. 5:11). ఈ పత్రిక వ్రాయడం

రచయితకు ఒక గొప్ప సవాలుగా ఉండెను. వారు ఎంతక్రిందకి పడిపోయారో అను విషయమును మనము అర్థము చేసుకొనువరకు, రచయిత ఎదుర్కొన్న సవాలును మనము స్పష్టముగా గ్రహించలేము.

"ఊహించదగిన సమస్యలకు" సంబంధించిన మాటలు, మరి ఎక్కువగా ఉన్నావేమో మనము పరిశీలిస్తూ చూడవలెను. "మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటి యందు మరి విశేష జాగ్రత్త కలిగి యుండవలెను" అని అతడు చెప్పిన ఈ మాటలలో మరొక సమస్య ఉండవచ్చును. ఈ రకమైన మాటలను మనము మన పట్టికలో చేర్చుకొందము. "మనము విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు" లాంటి మాటలను రచయిత చెప్పిన దానిని బట్టి, వారు కొట్టుకొనుపోయే స్థితిలో ఉన్నారని రచయిత భావిస్తున్నాడా? లేక దేవుని వాక్యమును వినే విషయములో వారు విశేష జాగ్రత్త కలిగి ఉండుట లేదు గనుక వారు కొట్టుకు పోయే క్రమములో ఉన్నారని రచయిత వారిని గూర్చి ప్రస్తావిస్తున్నాడా? ఇలాంటి వచనమును మరలా పరిశీలించాలి.

ఈ పత్రికలో హెబ్రీ క్రైస్తవులను గూర్చి రచయిత యొక్క "ఆలోచన సరళి"ని మనము కొద్ది కొద్దిగా సేకరిస్తూ ముందుకు సాగుదము. ఈ పత్రిక యొక్క నిర్మాణమును రూపించుటలో రచయిత ఎలాగు మూడు మెట్ల పద్ధతిని వినియోగించెనో నీవు కనుగొనగలవా? మొదటి మెట్టుకు అతడెన్నుకొనిన పాత్ర ఆచూకి ఇస్తున్నాను. ఎఱ్ఱ సముద్రములో ఆరిన నేలమీద నడిచిన పాత్ర...

రచయిత హెబ్రీ క్రైస్తవులకు ఇచ్చిన సలహాలు మనలను ప్రోత్సహించుటకే అని ఈ పాఠము వ్రాయుటలోగల ముఖ్యఉద్దేశమదే అని గమనించుము. విశ్వాసము నకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసు-సంఘమును గాని లేక వ్యక్తిగత క్రైస్తవులమైన మనలను గాని ఈ క్రైస్తవ పరుగుపందెములో నడిపించుచున్నాడా (12:2)? లేక వినిన వాక్యమును విడిచిపెట్టి మనము కొట్టుకొనిపోవుచున్నామా (2:1)? మనము పరుగుపందెములో పరుగెడుతున్నామా? లేక కొట్టుకొనిపోవు క్రమములో ఉన్నామా? కొట్టుకొనుపోయే క్రమములో ఉంటే, సవాలును స్వీకరించుదాము. మన బైబిలు పఠనమునందు మరి విశేష జాగ్రత్త కలిగియుందము. మన బలహీనతలను తొలగించు కొనుటకు మరియు మనలను బలపరచుటకు దేవుడు హెబ్రీ పత్రిక ద్వారా మనతో మాటాలడు చున్నట్లు వాక్యమును విందాము.